క్లుప్తంగా

పట్టణ అభివృద్ధికి చర్యలు



మాట్లాడుతున్న చైర్మన్ మమతారెడ్డి

పెద్దపల్లిరూరల్: పట్టణాన్ని అభివృద్ధి చేసేందుకు ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతున్నామని మున్సిపల్ చైర్‌పర్సన్ మమతారెడ్డి అన్నారు. శనివారం చైర్‌పర్సన్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో 28 అంశాలను ఏకగ్రీవంగా ఆమోదించారు. పలువురు కౌన్సిలర్లు రెండు అంశాలపై అభ్యంతరాలు లేవనెత్తగా కౌన్సిల్‌లో మెజార్టీ సభ్యులు ఆమోదం తెలిపారు. పట్టణాన్ని సర్వాంగసుందరంగా తీర్చిదిద్దేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్, మేనేజర్ శివప్రసాద్, వైస్‌చైర్మన్ నాజ్మీన్‌సుల్తానా, పాటు కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

ప్రజాధనాన్ని దోచుకుంటున్నారు

పెద్దపల్లిరూరల్: ప్రజలకు సేవ చేయాల్సింది పోయి ప్రజాధనాన్ని స్వాహా చేసేందుకు యత్నించడమేంటని అధికార బీఆర్‌ఎస్‌కు చెందిన కౌన్సిలర్ కొలిపాక శ్రీనివాస్, నాయకుడు చిరంజీవి ఆరోపించారు. మిషన్ భగీరథ పనుల పేరిట రూ.60లక్షల బిల్లులను ఎలా ప్రవేశపెడతారని మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో శనివారం కమిషనర్ వెంకటేశ్‌ను ప్రశ్నించారు. మున్సిపల్ నిధుల దుర్వినియోగంపై ఉన్నతాధికారులకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసి సమగ్ర విచారణ జరిపించాలని కోరుతామన్నారు.

ట్రినిటిలో ఫ్రెషర్స్ డే



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న విద్యాసంస్థల అధినేత ప్రశాంత్‌రెడ్డి

పెద్దపల్లిరూరల్: పెద్దపల్లిలోని ట్రినిటి డిగ్రీ, పీజీ కాలేజీ విద్యార్థులు ప్రవాహ పేరిట శనివారం ఫ్రెషర్స్‌డే వేడుకలు నిర్వహించారు. ట్రినిటి విద్యాసంస్థల అధినేత దాసరి ప్రశాంత్ రెడ్డి ఆర్ట్స్‌కాలేజీ ప్రిన్సిపాల్ మొహమ్మద్ జాఫర్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమం ప్రారంభించారు. విద్యార్థులు ఇచ్చిన ప్రదర్శనలు పలువురిని అలరించాయి. ప్రిన్సిపాల్ రాజు, వైస్‌ప్రిన్సిపాల్ నీతారెడ్డి పాల్గొన్నారు.


మదర్ థెరిస్సాలో పరిచయ్-2023



ఫ్రెషర్స్‌డేలో ప్రిన్సిపాల్, అధ్యాపకులు


పెద్దపల్లిరూరల్: పెద్దపల్లిలోని మదర్ థెరిస్సా ఇంజనీరింగ్ కాలేజీలో శనివారం పరిచయ్-2023 పేరిట డిప్లొమా విద్యార్థులకు ఫ్రెషర్స్‌డే వేడుకలు నిర్వహించారు. విద్యార్థులు ఇచ్చిన సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. ప్రిన్సిపాల్ శ్రీనివాస్, హెచ్‌వోడీ అనిల్‌కుమార్, శ్రీధర్, భరత్‌కుమార్, అర్షియా, ఏవో పవన్ కుమార్ ఉన్నారు.

'కంఫర్ట్'లో నోబ్యాగ్ డే



కమాన్‌పూర్: మండల కేంద్రంలోని కంఫర్ట్ గ్రామర్ పాఠశాలలో శనివారం నో బ్యాగ్ డే నిర్వహించారు. ప్రభుత్వం ప్రతి నెలా చివరి శనివారం నో బ్యాగ్ డే కార్యక్రమం నిర్వహించాలని ఆదేశాలు జారీ చేసిన విషయం విదితమే. చిన్నారులు సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు అర్నకొండ వినయ్‌కుమార్, కరస్పాండెంట్ సౌమ్య, తిరుపతి, భారతి, ఫరీన్, వసంత, సంధ్య, జ్యోతి పాల్గొన్నారు.

బీజేపీలో చేరికలు



మంథని: మంథని మండలం భట్టుపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు గొట్టం లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో సుమారు 50మంది గ్రామస్తులు శనివారం బీజేపీలో చేరారు. పార్టీ పార్లమెంట్ కన్వీనర్ మల్లికార్జున్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చంద్రుపట్ల సునీల్‌రెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. జిల్లా అధికార ప్రతినిధి పోతరవేణి క్రాంతికుమార్, మండల అధ్యక్షుడు వీరబోయిన రాజేందర్, పట్టణ అధ్యక్షుడు బూడిద తిరుపతి ఉన్నారు.

గురువుల మాటలు ఆచరించాలి

- మంత్రి కొప్పుల ఈశ్వర్



మంత్రిని సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

ధర్మారం: విద్యార్థుల భవిష్యత్‌కు బాటలు వేసేది ఉపాధ్యాయులేనని, గురువుల మాటలు ఆచరిస్తే ఉన్నత స్థితికి ఎదుగుతారని మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. ధర్మారం మండలం కేంద్రంలోని గౌతమిబుద్ధ ఫంక్షన్‌హాల్‌లో శనివారం సాయంత్రం సాయి మణికంఠ హైస్కూల్ ఎంటర్ టైనికా 2023 వేడుకలకు మంత్రి కొప్పుల ఈశ్వర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పాఠశాలలోని 84 మంది ఉపాధ్యాయులకు ఎల్‌ఎం కొప్పుల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో హెల్త్‌కార్డులు అందించారు. ఈ సందర్భంగా పాఠశాల తెలుగు ఉపాధ్యాయుడు కొప్పుల ఈశ్వర్‌పై పాడిన పాట ఆకట్టుకుంది. సాయి మణికంఠ హైస్కూల్ కరస్పాండెంట్ జైన సురేశ్‌కుమార్, ఎండీ రమాదేవి, సర్పంచ్ పుస్కూరి జితేందర్‌రావు, ఎంపీపీ ముత్యాల కరుణశ్రీ, జెడ్పీటీసీ పుస్కూరి పద్మజ, వైస్ ఎంపీపీ మెడవేని తిరుపతి, రైతుబంధు సమితి జిల్లా సభ్యుడు పుస్కూరి రామారావు, ఉపసర్పంచు ఆవుల లత పాల్గొన్నారు.

జర్నలిస్టులకు ఇళ్లస్థలాలు కేటాయించాలి

ధర్మారం: జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని పెద్దపల్లి డిస్ట్రిక్ట్ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్ హౌసింగ్ బిల్డింగ్-కన్‌స్ట్రక్షన్ మల్టీ అండ్ కోఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ ఆధ్వర్యంలో శనివారం ధర్మారం మండలం పుట్టపాకలో మంత్రి కొప్పుల ఈశ్వర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఇళ్ల స్థలాల కేటాయింపులో జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీకి ప్రాధాన్యం ఇవ్వాలని మంత్రిని కోరారు. సానుకూలంగా స్పందించిన మంత్రి ఐటీశాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు ఆదివారం పర్యటన నేపథ్యంలో ఆయన దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. అలాగే శనివారం ఉదయం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో కలెక్టర్ ముజామిల్ ఖాన్‌కు సైతం జర్నలిస్టులు వినతిపత్రం అందజేశారు. ప్రింట్ మీడియా జర్నలిస్టులు అంకరి ప్రకాష్, గుడ్ల శ్రీనివాస్, గణేశ్, బందెల రాజశేఖర్,



మంత్రికి వినతిపత్రం ఇస్తున్న జర్నలిస్టులు

దొమ్మటి రాజేశ్, ఎర్రోజు వేణుగోపాల్, మల్లేశ్‌యాదవ్, ఆకుల రమేశ్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు నల్లపు తిరుపతి, సమ్మయ్య, కుమార్, శ్రీనివాస్, అంజిబాబు తిరు శంకర్‌గౌడ్, ప్రవీణ్ పాల్గొన్నారు.

ప్రజా అవసరాలకు అనుగుణంగా పాలన



మాట్లాడుతున్న చైర్‌పర్సన్ పుట్ట శైలజ

మంథని: మంథని మున్సిపల్ పరిధిలో ప్రజా సమస్యలకు అనుగుణంగా పరిపాలన సాగిస్తున్నట్లు మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజ అన్నారు. శనివారం మున్సిపల్ కార్యాలయములో సాధారణ సమావేశం నిర్వహించి పలు తీర్మానాలు చేశారు. కార్యాలయ భవనం దక్షిణం వైపు ప్రహరీ నిర్మాణానికి ఆమోదం తెల్పినట్లు చెప్పారు. మండలంలోని ఉప్పట్ల గ్రామపంచాయతీ పరిధిలోని ఎఫ్‌ఎస్‌టీపీ కేంద్రానికి విద్యుత్ సరఫరా సమకూర్చుతామని తెలిపారు. బోయిన్‌పేటలో పాత ఆర్ అండ్‌బీ గెస్ట్ హౌస్ ఆనుకుని ఉన్న ప్రభుత్వ స్థలాన్ని గొల్లగూడెం యాదవ సంఘానికి కేటాయించినట్లు పేర్కొన్నారు. స్వచ్ఛతాహీ సేవా కార్యక్రమంలో భాగంగా క్రీడల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతి అందజేశారు. మున్సిపల్ కమిషనర్ సతీశ్, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు ఉన్నారు.

కమ్యూనిటీ హాల్ ప్రారంభం

మున్సిపల్ పరిధిలోని అంబేద్కర్ నగర్‌లో రూ.22 లక్షలతో చేపట్టే కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులను మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజ శనివారం ప్రారంభించారు. మున్సిపల్ వైస్‌చైర్మన్ ఆరెపల్లి కుమార్ తదితరులు ఉన్నారు.

ఆధార్ సెంటర్ ఏర్పాటు చేయాలని ఆందోళన



సుల్తానాబాద్: ఆధార్ కేంద్రం ఏర్పాటు చేయాలని ఆందోళన చేస్తున్న ప్రజలు

సుల్తానాబాద్: ప్రభుత్వం ప్రజల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన ఆధార్ కేంద్రం పనిచేయక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఏడాదికిపైగా ఆధార్ కేంద్రం పనిచేయకపోవడంతో మున్సిపల్‌తో పాటు 29గ్రామాల ప్రజలు శనివారం ఆందోళనకు దిగారు. రాజీవ్ రహదారిపై రాస్తారోకో చేశారు. తహసీల్దార్ వచ్చేవరకు ఆందోళన విరమింపజేయమని భీష్మించుకొని కూర్చున్నారు. తహసీల్దార్ వచ్చి ప్రజలకు హామీ ఇవ్వడంతో ఆందోళన విరమింపజేశారు.

మీసేవ కేంద్రాల వద్ద బారులు



యైటింక్లయిన్‌కాలనీ: మీసేవ కేంద్రం వద్ద జనాలు

యైటింక్లయిన్‌కాలనీ: ప్రభుత్వం చేపట్టిన ఆరోగ్యశ్రీ కార్డు కోసం సెప్టెంబర్ 30తేదీ చివరిరోజు కావడంతో కాలనీలోని మీసేవ కేంద్రాల వద్ద జనం బారులు తీరారు. కాగా రాత్రి 8 గంటలైనా జనం రద్దీ తగ్గలేదు. ఓ వైపు ఆన్‌లైన్ సమస్యలు తలెత్తడంతో చాలా మంది కేంద్రాల నుంచి వెనుదిరిగారు. సమయం తక్కువగా ఉండడంతో కేవైసీ చేసుకోలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఆధార్ కేవైసీ కోసం గడువు పెంచాలని ప్రజలు కోరారు.

పారదర్శకంగా సొసైటీ లావాదేవీల నిర్వహణ



అవార్డు అందిస్తున్న అసిస్టెంట్ రిజిస్ట్రార్

సుల్తానాబాద్: ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో లావాదేవీలు పారదర్శకంగా నిర్వహించడంతోనే రాష్ట్రంలోనే సొసైటీ ప్రథమ స్థానంలో నిలిచిందని సహకార సంఘం అసిస్టెంట్ రిజిస్ట్రార్ కె.అశోక్ కుమార్, సింగిల్‌విండో చైర్మన్ కేడీసీసీబీ ఉమ్మడి జిల్లా జిల్లా డైరెక్టర్ శ్రీగిరి శ్రీనివాస్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని సుల్తానాబాద్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. స్వల్పకాలిక, దీర్ఘకాలిక రుణాలు ఇవ్వడమే కాకుండా సకాలంలో రైతులు చెల్లించడంతో చిరు వ్యాపారులకు రుణాలు అందజేస్తున్నామని వివరించారు. కేడీసీసీబీ జిల్లా కార్యదర్శి బూరుగు సంతోష్‌కుమార్, సర్పంచ్ కె.విజేందర్, డైరెక్టర్స్, పన్నాల రాములు, బండ గోపయ్య, ముద్దసాని సురేశ్‌రెడ్డి, కూకట్ల ఓదెలు, మేకల రాజయ్య, వృస్తెం గణేశ్, తేలుకుంట సుగుణాకర్, మానుపటి పోచమ్మ, గెల్లు పద్మ, సంఘ సిబ్బంది రాజు, శ్యామ్, నాగరాజు, మహేశ్, సంధ్య, రమ, సరిత, ప్రవీణ్, జయంతి, కుమార్ పాల్గొన్నారు.

అమెరికాలో గణేశ్ నిమజ్జనం



గణనాథుడికి హారతి ఇస్తున్న మహిళలు

మంథని: అమెరికాలోని ఆయా ప్రాంతాల్లో నివాముండే మంథని వాసులు గణపతి నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. నిమజ్జన వేడుకలను వైభవంగా చేపట్టారు. వర్జీనియాలో నిమజ్జన వేడుకలు నిర్వహించినట్లు అమెరికాలో నివాసం ఉండే స్వాతి, విజయ్ తెలిపారు.

ప్రభుత్వాసుపత్రి కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



సమ్మెలో పాల్గొన్న కార్మికులు

పెద్దపల్లిరూరల్: జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు ప్రభుత్వం పరిష్కరించాలని సీఐటీయూ నాయకులు డిమాండ్ చేశారు. శనివారం నుంచి సమస్యల సాధనకోసం కార్మికులు నిరవధిక సమ్మెకు దిగారు. నెలలు తరబడి పెండింగ్‌లో ఉన్న వేతనాలు వెంటనే చెల్లించాలని నాయకురాలు జ్యోతి, అశోక్, రవీందర్ డిమాండ్ చేశారు. నాయకులు శివ, వెంకటేశ్, సతీశ్, రాజు, లక్ష్మి, విజయ, కళ్యాణి, లావణ్య, లక్ష్మి, రాజేశ్, రవి పాల్గొన్నారు.

తాగునీటి కోసం ఆందోళన



ఆందోళన విరమింపజేస్తున్న ఎస్సై విజేందర్

సుల్తానాబాద్: తాగునీరు రాకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని పట్టణంలోని మూడో వార్డు ప్రజలు శనివారం ఆందోళన బాట పట్టారు. తాగునీరుకు సమయపాలన లేకపోవడంతో పాటు తక్కువ నీరు రావడంతో బావులు, బోర్‌వెల్ లేని వారి పరిస్థితి ఏంటని వారు ప్రశ్నించారు. ఆందోళన చేస్తున్న సమాచారాన్ని అందుకున్న ఎస్సై విజేందర్, వినీత ఆందోళన విరమింపజేశారు. కౌన్సిలర్ నిషా రఫిక్, లక్ష్మి, ఫారుక్, సుజాత, మల్లేశ్వరి మహేశ్వరి, అప్సరి పాల్గొన్నారు. మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్ పిలిపించి ప్రజలకు అర్థమయ్యేలా వివరించి తాగునీరు వచ్చేలా చూస్తామని హామీ ఇచ్చారు. కాగా మండలంలోని గట్టెపల్లి మానేరు వాగు నుంచి వచ్చే పైప్‌లైన్ భారీ వర్షాలకు కొట్టుకుపోవడంతో తాగునీటికి ఇబ్బందులు వస్తున్నాయని, ప్రజల కోరిక మేరకు మరమ్మతు చేస్తున్నట్లు పనులు చేపట్టారు.

ఎన్నికలను అడ్డుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వం



మాట్లాడుతున్న సత్తయ్య

గోదావరిఖని: గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికలను రాష్ట్ర ప్రభుత్వం అడ్డుకుంటోందని హెచ్‌ఎంఎస్ ప్రధాన కార్యదర్శి యాదగిరి సత్తయ్య విమర్శించారు. శనివారం స్థానిక జీడీకే-2ఏ- గనిపై ఏర్పాటు చేసిన గేట్ మీటింగ్‌లో మాట్లాడారు. తమ యూనియన్ కార్మికుల వెన్నంటిఉండి పోరాడుతోందన్నారు. సింగరేణిలో రాజకీయ జోక్యంగా విపరీతంగా పెరిగిపోయిందన్నారు. రాబోయే ఎన్నికల్లో బీఎంఎస్‌ను గెలిపించాలని కోరారు. నాయకులు తాట్ల లక్ష్మయ్య, మాదాసు రవీందర్, సంగాని సాంబయ్య, పెంచాల వెంకటస్వామి, రాపల్లి వజ్రవేణు, పింగిలి అజయ్‌కుమార్, పి.బాలయ్య, ఎల్లావుల కోటయ్య, మల్లేశం, నగేశ్ పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లలో అవకతవకలు లేకుండా చూస్తాం



మాట్లాడుతున్న చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి

ఓదెల: మండలంలోని పొత్కపల్లి సొసైటీ సర్వసభ్య సమావేశం శనివారం జరిగింది. ఈ సందర్భంగా సింగిల్‌విండో చైర్మన్ ఆళ్ల శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ రాబోయే సీజన్‌లో రైతులు పండించిన ధాన్యం కొనుగోళ్ల విషయంలో అవకతవకలు లేకుండా చూస్తామని తెలిపారు. రైతులకు అందుబాటులో ఉంటూ సేవలు అందిస్తామన్నారు. సీఈవో గోలి అంజిరెడ్డి, సర్పంచు ఆళ్ల రాజిరెడ్డి, ఎంపీటీసీ రాగిడి రవీందర్‌రెడ్డి, డైరెక్టర్లు మూల ప్రేంసాగర్‌రెడ్డి, కొట్టె దేవేందర్, చింతం కుమారస్వామి, బొంగోని శ్రీనివాస్‌గౌడ్, బ్యాంకు మేనేజర్ బుడిగె స్వామి, మాజీ వైస్ ఎంపీపీ కొమురయ్య, రైతులు లక్ష్మారెడ్డి, జితేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

✦ఎన్నికలపై ముందస్తు ప్రణాళిక

యైటింక్లయిన్‌కాలనీ: ఆర్జీ-2 ఏరియా హెచ్‌ఎంఎస్ కార్యాలయంలో శనివారం నిర్వహించిన ప్రచార కమిటీ ముఖ్యనాయకులు సమావేశంలో సింగరేణి ఎన్నికలపై ముందస్తుగా ప్రణాళిక సిద్ధం చేసుకున్నట్లు తెలిపారు. ఎన్నిలు ఎప్పుడు వచ్చినా హెచ్‌ఎంఎస్‌కు కార్మికుల మద్దతు ఉంటుందన్నారు. నాయకులు రామేశ్, ఆయాజొద్దీన్, అజీమ్ పాషా, ఉమేశ్‌రావు, వేణుగోపాల్, లక్ష్మయ్య, ఇస్మాయిల్, మల్లేశ్, రమేశ్, రాము, గోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

✦ఐఎఫ్‌టీయూ నేత కుమారస్వామి వర్ధంతి

యైటింక్లయిన్‌కాలనీ: కార్మిక హక్కుల కోసం నిరంతరం ఉద్యమించిన ఐఎఫ్‌టీయూ నేత కొదురుపాక కుమారస్వామి వర్ధంతి శనివారం ఆర్జీ-2 ఏరియాలో నిర్వహించారు. కుమారస్వామి స్మారక స్తూపం వద్ద ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కృష్ణ హాజరయ్యారు. ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. నాయకులు ఎ. వెంకన్న, నరేశ్, అశోక్, రాజనర్సు, బుచ్చమ్మ, కాంతయ్య, శారద, శంకర్ లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

✦పీజీ కళాశాలలో స్వచ్ఛభారత్ కార్యక్రమం

గోదావరిఖనిటౌన్: పట్టణంలోని యూనివర్సిటీ పీజీ కళాశాలలో ఎన్‌ఎస్‌ఎస్ విభాగం ఆధ్వర్యంలో శనివారం స్వచ్ఛభారత్ నిర్వహించారు. విద్యార్థులు కళాశాల ప్రాంగణంలోని పిచ్చిమొక్కలను తొలగించారు. ప్రిన్సిపాల్ ఎస్.రమాకాంత్, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం అధికారి ప్రసాద్ పాల్గొన్నారు.

✦సమస్యలపై జిల్లావ్యాప్త సదస్సు

గోదావరిఖని: దళితులు ఎదుర్కొంటున్న సమస్యలపై త్వరలో జిల్లావ్యాప్త సదస్సు నిర్వహించనున్నట్లు ఆలిండియా అంబేడ్కర్ సంఘం నాయకులు మైస రాజేశ్, బొంకూరు మధు, కాంపెల్లి సతీశ్ పేర్కొన్నారు. శనివారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. నాయకులు లింగయ్య, రామస్వామి, పోగుల రంగయ్య, అడ్కాపురం చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

✦కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం

యైటింక్లయిన్‌కాలనీ: రామగుండం కార్పొరేషన్ 19వ డివిజన్ ఏరియాలో కాంగ్రెస్ నాయకులు శనివారం ఇంటింటా తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీ పథకాలపై ప్రజలకు వివరించారు. డివిజన్ అధ్యక్షుడు మల్లారెడ్డి తిరుపతిరెడ్డి, నాయకులు రాజేశ్, చక్రపాణి, సునీత, అవినాష్ పాల్గొన్నారు.

✦గాయత్రీ విద్యార్థుల ఇండస్ట్రియల్ టూర్

పెద్దపల్లిరూరల్: పెద్దపల్లిలోని గాయత్రీ డిగ్రీ, పీజీ కాలేజీకి చెందిన విద్యార్థులు శనివారం సుగ్లాంపల్లిలోని పరిశ్రమ సందర్శించారు. ప్రిన్సిపాల్ రవీందర్, అధ్యాపకులు ఉన్నారు.

✦పట్టాదారులు ఈ కేవైసీ చేయించుకోవాలి

కమాన్‌పూర్: పట్టాదారు పాసుబుక్స్ కలిగిన రైతులు ఆధార్, బ్యాంకు ఖాతాలకు ఫోన్ నంబర్‌తో తప్పనిసరిగా ఈ కేవైసీ చేయించుకోవాలని కమాన్‌పూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ దాసరి రాయలింగు సూచించారు. ఏఎంసీ కార్యాలయంలో శనివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.

✦పల్లె పరిమళాలు పుస్తకావిష్కరణ

ధర్మారం: మండలంలోని నర్సింహులపల్లి పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న కందుకూరి భాస్కర్ సంపాదకత్వంలో వెలువడిన పల్లె పరిమళాలు పుస్తకాన్ని పాఠశాల ఆవరణలో శనివారం ఏఎంఓ పీఎం షేక్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పిల్లల రచనలతో పుస్తకం తీసుకువచ్చిన కందుకూరి భాస్కర్‌ను ప్రత్యేకంగా అభినందించారు.

✦జాబ్‌మేళాలో 80మంది ఎంపిక

సుల్తానాబాద్: మండల కేంద్రంలోని శ్రీవాణి డిగ్రీ, పీజీ కళాశాలలో పలు సంస్థలు ఉద్యోగాల కోసం ఇంటర్వ్యూ నిర్వహించగా 80 మంది ఎంపికైనట్లు శ్రీవాణి విద్యాసంస్థల కరస్పాండెంట్ రేకులపల్లి శశాంక తెలిపారు. శనివారం కళాశాల ఆవరణలో ఇంటర్వ్యూ నిర్వహించగా జాబ్‌మేళాకు స్పందన లభించినట్లు నిర్వాహకులు తెలిపారు.

✦బీజేపీతోనే అభివృద్ధి

పెద్దపల్లిరూరల్: బీజేపీ అధికారంలోకి వస్తేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గొట్టిముక్కుల సురేశ్‌రెడ్డి అన్నారు. పెద్దపల్లి మండలం చీకురాయికి చెందిన పలువురు నాయకులకు శనివారం కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. నాయకులు ప్రమోద్‌రావు, కరుణాకర్, సంపత్‌చారి, సయ్యద్ ఫయాజ్, వైద తిరుపతి, లక్ష్మణ్, వేణు, రజనీకర్‌రెడ్డి, అనిల్ ఉన్నారు.

✦కాంట్రాక్టు కార్మికులను క్రమబద్ధీకరించాలి

రామగిరి: సింగరేణిలోని కాంట్రాక్ట్ కార్మికులకు ఇచ్చిన హామీలను సీఎం కేసీఆర్ మర్చిపోయారని, కాంట్రాక్టు కార్మికులను క్రమబద్ధీకరించాలని ఐఎన్‌టీయూసీ కాంట్రాక్ట్ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు ఉడుత శంకర్, జిల్లా కోఆర్డినేటర్ బండ కిరణ్‌రెడ్డి అన్నారు. శనివారం సెంటినరీకాలనీలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పన్నూర్ ఎంపీటీసీ గణపతి, కాంగ్రెస్ మహిళా మండల అధ్యక్షురాలు రాధారెడ్డి, మల్లారెడ్డి, చంద్రశేఖర్, కుమార్, రాజయ్య, నవీన్ పాల్గొన్నారు.

తొమ్మిదేళ్లుగా ప్రజలను మభ్యపెడుతున్న బీఆర్‌ఎస్



ప్రచారం చేస్తున్న దాసరి ఉష

సుల్తానాబాద్‌రూరల్: అభివృద్ధి చేస్తున్నామని చెప్పి అప్పులకుప్పగా మార్చి తొమ్మిదేళ్లుగా బీఆర్‌ఎస్ ప్రభుత్వం ప్రజలను మభ్యపెడుతోందని బీఎస్పీ పెద్దపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి దాసరి ఉష ఆరోపించారు. మండలంలోని నీరుకుల్ల గ్రామంలో శనివారం మన ఊరు-మన ఉష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటా తిరుగుతూ బీఆర్‌ఎస్, కాంగ్రెస్ పార్టీలు చేస్తున్న దోపిడీని వివరించడంతో పాటు బీఎస్పీ అధికారంలోకి వస్తే చేపట్టే సంక్షేమ పథకాల గురించి వివరించారు. బహుజనుల కళ సహకారం కోసం బీఎస్పీని ఆదరించాలని కోరారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు రాజు, ఉపాధ్యక్షుడు వెంకటేశ్, కార్యవర్గ సభ్యులు బాబు, డివిజన్ అధ్యక్షుడు దుర్గయ్య, ఉపాధ్యక్షుడు గోపాల్, కోశాధికారి ఎండీ రియాజ్, మహిళా కన్వీనర్ శోభ, చంద్రశేఖర్, శారద పాల్గొన్నారు.

క్రైం న్యూస్

✦ఉరేసుకొని యువకుడు ఆత్మహత్య

యైటింక్లయిన్‌కాలనీ: యైటింక్లయిన్‌కాలనీ టీ2-550 క్వార్టర్‌లో నివాసం ఉంటున్న సింగరేణి కార్మికుడు దాది శ్రీనివాస్ కుమారుడు దాది సాయి ప్రణీత్ (24) శనివారం ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గోదావరిఖని టూటౌన్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కాలనీ అల్లూరు గ్రామంలోని ఓ ఇంట్లో అద్దెకు ఉంటున్న సాయిప్రణీత్ కొంతకాలంగా మేకల వ్యాపారం చేస్తున్నాడు. శనివారం ఉదయం ఇంటి నుంచి తన మేకల షెడ్డు వద్దకు వెళ్లి ఇంటిపై కప్పుకు తాడుతో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. తన కుమారుడి మృతిపై అనుమానం ఉన్నట్లు మృతుడి తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు టూటౌన్ పోలీసులు పేర్కొన్నారు.

✦పెద్దపల్లిలో..

పెద్దపల్లిరూరల్: పెద్దపల్లి పట్టణశివారు బందంపల్లికి చెందిన సిరవేణ శ్రీధర్ (26) క్రిమిసంహారక మందుతాగి శనివారం ఆత్మహత్య చేసుకున్నాడు. గ్రామస్తుల కథనం ప్రకారం శ్రీధర్ కొంతకాలంగా హైదరాబాద్‌లో ప్రైవేట్ ఉద్యోగిగా పనిచేస్తూ జీవనం సాగించేవాడు. ఇటీవల శ్రీధర్ సమీప బంధువైన యువకుడు ఆత్మహత్య చేసుకోగా ఆయన కర్మకాండలో పాల్గొనేందుకు వచ్చి మద్యం సేవించి అదే మత్తులో క్రిమిసంహారక మందుతాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. స్థానికులు వెంటనే చికిత్స నిమిత్తం పెద్దపల్లికి తరలించారు. చికిత్స పొందుతూ మరణించాడు. ఈ విషయంపై ఎలాంటి ఫిర్యాదు అందలేదని పోలీసులు తెలిపారు.

✦గీత కార్మికుడికి గాయాలు

రామగిరి: మండలంలోని కల్వచర్లకు చెందిన గీత కార్మికుడు ముత్యం రాజయ్య(50) ఈత చెట్టుపై నుంచి పడటంతో తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం రాజయ్య రోజూలాగే ఈత చెట్టు ఎక్కి కల్లు తీస్తుండగా మోకు జారి కింద పడగా తీవ్ర గాయాలయ్యాయి. కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. గాయపడ్డ గీత కార్మికుడిని ప్రభుత్వం ఆదుకోవాని ఆ సంఘం అధ్యక్షుడు కాట రాజేందర్ గౌడ్, ఉపాధ్యక్షుడు ముత్యం సతీశ్‌గౌడ్, పల్లెర్ల శ్రీనివాస్‌గౌడ్, మండల అధ్యక్షుడు మల్యాల మోహన్‌గౌడ్ డిమాండ్ చేశారు.

✦చౌరస్తాలో ఫ్లెక్సీ వివాదం

గోదావరిఖని: గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో శనివారం రాత్రి ఫ్లెక్సీల వివాదం చెలరేగింది. మున్సిపల్ అధికారులు కాంగ్రెస్‌కు చెందిన ఫ్లెక్సీలను తొలగించే ప్రయత్నం చేయగా కాంగ్రెస్ నాయకులు అక్కడకు చేరుకుని అడ్డుకున్నారు. దీంతో కొద్ది సేపు వాగ్వాదం జరిగింది. గోదావరిఖని వన్‌టౌన్ సీఐ ప్రమోద్‌రావు అక్కడికి చేరుకుని ఇరు వర్గాలను అక్కడ నుంచి పంపించి వేయడంతో వివాదం సద్దుమణిగింది.

బొగ్గు ఉత్పత్తికి అంతరాయం కలగొద్దు

రామగిరి: ఆర్జీ-3 డివిజన్‌లో నిర్దేశిత బొగ్గు ఉత్పత్తి లక్ష్య సాధను అంతరాయం కలగకుండా చర్యలు చేపటాలని జీఎం సుధాకర్‌రావు ఆదేశించారు. తన జీఎం కార్యాలయంలో శనివారం అధికారులతో బొగ్గు ఉత్పత్తిపై సమీక్షించారు. వర్షాలతో ఉపరితల గనుల్లో నిలిచిన నీటిని పంపుల ద్వారా బయటకు పంపించాలని సూచించారు. ఏరియా ఇంజినీర్ పి.ఏలీషా, ఫైనాన్స్ ఏజీఎం పి.శ్రీనివాసులు, ఎస్‌వోటూ జీఎం రఘుపతి, ఏరియా సేఫ్టీ అధికారి సీహెచ్ వెంకటరమణ, ఐఈడీ, సీహెచ్‌పీ, సివిల్ డీజీఎంలు చంద్రశేఖర్, కాశీవిశ్వేశ్వర్‌రావు, పద్మరాజు, పర్సనల్ మేనేజర్ రవీందర్‌రెడ్డి, ప్రాజెక్టు ఇంజినీర్‌లు ఆర్.శ్రీనివాస్, ఎం.నాగరాజు, మేనేజర్‌లు ఉదయ్ హరిజన్, కేవీ రామారావు, నాణ్యత అధికారి బీవీ సత్యనారాయణ పాల్గొన్నారు.

ఓటు ప్రాముఖ్యతపై అవగాహన

సుల్తానాబాద్‌రూరల్: ఓటు ప్రాముఖ్యతపై ప్రతి ఒక్కరికీ అవగాహన ఉండాలని మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ఎరువ రఘునాథ్ అన్నారు. సుల్తానాబాద్ మండలం గర్రెపల్లిలోని మోడల్ స్కూల్ విద్యార్థులు ఈవీఎం, వీవీప్యాట్‌లపై ప్లకార్డుతో శనివారం గ్రామస్తులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అధ్యాపకులు శ్రీనివాస్, ఫర్హీన్, పూర్ణచందర్, విద్యార్థులు పాల్గొన్నారు.

ముత్తారం మండలంలో..

ముత్తారం: మండలంలోని అడవిశ్రీరాంపూర్, ముత్తారం, ఖమ్మంపల్లి, సీతంపల్లి, రామకృష్ణాపూర్‌లో శనివారం ఓటుహక్కు వినియోగంపై రెవెన్యూ అధికారులు, స్థానికులు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ శ్రీధర్, జూనియర్ అసిస్టెంట్ మదన్‌మోహన్ పాల్గొన్నారు.

రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్‌దే అధికారం



ప్రచారంలో విజయరమణారావు

ఓదెల: రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే, టీపీసీసీ ఉపాధ్యక్షుడు చింతకుంట విజయరమణారావు అన్నారు. శనివారం రాత్రి మండలకేంద్రం ఓదెలలో గడపగడపకూ కాంగ్రెస్ ప్రచారం చేశారు. కొనసాగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్‌ఎస్, బీజేపీ డీజిల్, గ్యాస్, పెట్రోల్ ధరలు పెంచి సామాన్యుల నడ్డి విరిచాయని ఆరోపించారు. పార్టీ మండల అధ్యక్షుడు మూల ప్రేంసాగర్‌రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీలు పిట్టల రవికుమార్, అంబాల కొమురయ్య, మాజీ ఉపసర్పంచులు తీర్థాల వీరన్న, ఆళ్ల సుమన్‌రెడ్డి, నాయకులు చీకట్ల మొండయ్య, బోడకుంట శంకర్, గోపతి సది, బోడకుంట రాజన్న పాల్గొన్నారు.